క్లుప్తంగా

శ్రీరామనవమి శుభాకాంక్షలు

- ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పీవీ సిద్దారెడ్డి




పుట్టపర్తి టౌన్‌: శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యేలు దుద్దుకుంట శ్రీధర్‌రెడ్డి, పీవీ సిద్దారెడ్డి బుధవారం ఓ ప్రకటనలో నియోజకవర్గ ప్రజలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలందరూ సుఖశాంతులు, సిరి సంపదలు, ఆరోగ్యాలతో సంతోషంగా జీవించాలని ఆకాంక్షించారు.

శుద్ధజల కేంద్రం ప్రారంభం



శుద్ధజల కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు శ్రీనివాసుల రెడ్డి

గాండ్లపెంట: మండల పరిధిలోని వేపరాల గ్రామంలో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యుడు పూల శ్రీనివాసులరెడ్డి బుధవారం మినరల్‌ వాటర్‌ ప్లాంట్‌ను ప్రారంభించారు. గ్రామంలో ఉచితంగా శుద్ధజలం అందించాలనే ఉద్దేశంతో పూల శ్రీనివాసులరెడ్డి తన సొంత నిధులతో శుద్ధిజల కేంద్రాన్ని ఏర్పాటు చేశారు.

వైఎస్సార్‌ బీమా తక్షణ సాయం అందజేత

పుట్టపర్తి అర్బన్‌: మండలంలోని ఐరగరాజుపల్లికి చెందిన భానుబీ ఇటీవల మృతి చెందడంతో ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి బుధవారం గ్రామానికి వెళ్లి వైఎస్సార్‌ బీమా కింద రూ.10 వేల తక్షణ సాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. మిగిలిన సొమ్ము త్వరలో మంజూరవుతుందని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు వెంకటరెడ్డి, సెక్రెటరీ ప్రభాకర్‌ పాల్గొన్నారు.

పట్టణ పరిశుభ్రతకు కృషి

ధర్మవరం రూరల్‌: పట్టణ పరిశుభ్రతకు మరింత కృషి చేస్తామని మున్సిపల్‌ కమిషనర్‌ మల్లికార్జున అన్నారు. బుధవారం మున్సిపల్‌ కార్యాలయ ఆవరణంలో 40 వార్డులకు సంబంధించి తోపుడు బండ్లను మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ లింగం నిర్మల, కౌన్సిలర్లు ప్రారంభించారు. కమిషనర్‌ మాట్లాడుతూ.. మున్సిపల్‌ సాధారణ నిధుల కింద 40 తోపుడు బండ్లను రూ.2,64,320లు ఖర్చు పెట్టి కొనుగోలు చేయడం జరిగిందన్నారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ మహబూబ్‌బాషా పాల్గొన్నారు.

ఇఫ్తార్‌ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే

కదిరి అర్బన్‌: పట్టణంలోని వలీసాబ్‌రోడ్‌లో బుధవారం మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పరికి నజీమున్నీసా నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌ విందులో ఎమ్మెల్యే డా.పీవీ సిద్దారెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌ కాంగ్రెస్‌ పార్టీ కదిరి నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్‌ఎండీ ఇస్మాయిల్‌, మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ రాజశేఖర్‌రెడ్డి, నాయకులు పరికి సాదిక్‌, షామీర్‌ పాల్గొన్నారు.

వడదెబ్బపై అప్రమత్తంగా ఉండాలి



సూచనలిస్తున్న జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి కృష్ణయ్య

ధర్మవరం రూరల్‌: ఎండలు తీవ్రత పెరగడంతో ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్‌ కృష్ణయ్య వైద్య సిబ్బందికి సూచించారు. బుధవారం పట్టణంలోని సాయినగర్‌, దుర్గానగర్‌లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను తనిఖీ చేశారు. వేసవిలో తట్టు, వడదెబ్బకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి తీవ్ర గాయాలు

తనకల్లు: మండల పరిధిలోని మండ్లిపల్లి వద్ద బుధవారం రెండు బైకులు ఢీ కొనడంతో ఇద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. కొట్టువారిపల్లికి చెందిన రామాంజి, లక్ష్మీనారాయణ ద్విచక్ర వాహనంలో కొక్కంటి క్రాస్‌ క్రాస్‌ నుంచి స్వగ్రామానికి బయలుదేరారు. అయితే మండ్లిపల్లి మలుపు వద్దకు రాగానే మరో బైక్‌ను ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో రామాంజి తలకు బలమైన గాయాలు కాగా, లక్ష్మీనారాయణ కాళ్లకు దెబ్బలు తగిలాయి. క్షతగాత్రులను చికిత్స కోసం 108 వాహనంలో తనకల్లుకు అక్కడి నుంచి కదిరికి తరలించారు. కాగా.. కొక్కంటి క్రాస్‌లోనే మరో బైక్‌ అదుపుతప్పి వ్యక్తులను ఢీకొట్టింది. రోడ్డు పక్కన నిలుచున్న ఉస్తినిపల్లికి చెందిన లోకనాథ్‌రెడ్డి, సాయి గాయపడ్డారు.

మహిళాభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



తనకల్లు: వైఎస్సార్‌ ఆసరా మెగా చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే డాక్టర్‌ సిద్దారెడ్డి



తాడిమర్రి: సీఎం జగన్‌ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డీసీఎంఎస్‌ చైర్మన్‌, ఎంపీపీ , తదితరులు



పుట్టపర్తి టౌన్‌: సీఎం జగన్‌ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న డ్వాక్రా మహిళలు

- ఎమ్మెల్యే డాక్టర్‌ సిద్దారెడ్డి

తనకల్లు: మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడమే ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి లక్ష్యమని ఎమ్మెల్యే డాక్టర్‌ పీవీ సిద్దారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌ సమీపంలోని పోలం సిద్దారెడ్డి ఫంక్షన్‌ హాల్‌లో డ్వాక్రా మహిళలకు వైఎస్సార్‌ ఆసరా మెగా చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదిగితే ఆ కుటుంబం మొత్తం అభివృద్ధి చెందుతుందన్నారు. మహిళా సాధికారతే లక్ష్యంగా సీఎం వైఎస్‌ జగన్‌ పని చేస్తున్నారని కొనియాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో అధిక ప్రాధాన్యతను ఇస్తూ మహిళల పక్షపాతిగా జగనన్న ముద్ర వేయించుకున్నారని తెలిపారు. సీఎం జగన్‌మోహన్‌రెడ్డి తన ప్రజా సంకల్ప పాదయాత్రలో డ్వాక్రా మహిళలకు రుణాలను మాఫీ చేస్తానని హామీ ఇచ్చారన్నారు. ఇచ్చిన మాట మేరకు ఇప్పటికే మూడో విడత వైఎస్సార్‌ ఆసరా పథకం అమలు చేస్తున్నారని చెప్పారు. గత ఎన్నికల సమయంలో స్వయం సహాయక సంఘాల మహిళలు బ్యాంకు నుంచి తీసుకున్న రుణాలను మాఫీ చేస్తానని మోసం చేసిన వ్యక్తి చంద్రబాబు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం వైఎస్‌ జగన్‌కు ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని చంద్రబాబు అర్థం పర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఎల్లో మీడియాలో అసత్య కథనాలను రాయిస్తూ రాక్షసానందాన్ని పొందుతున్నారని మండిపడ్డారు. అనంతరం 671 సంఘాలకు వైఎస్సార్‌ ఆసరా కింద రూ.4.27 కోట్ల చెక్కు అందజేశారు.

సీఎం జగన్‌ చిత్రపటానికి క్షీరాభిషేకం

వైఎస్సార్‌ ఆసరా సంబరాల్లో భాగంగా పొదుపు మహిళా సంఘాల సభ్యులు సీఎం వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో పార్టీ సీఈసీ సభ్యుడు ఆదిశేషు, మండల కన్వీనర్‌ మధుసూదన్‌రెడ్డి, మార్కెట్‌యార్డ్‌ చైర్మన్‌ ఈశ్వర్‌రెడ్డి, ఎంపీపీ వైవీ కౌసల్య, వైస్‌ ఎంపీపీలు సానే రమణమ్మ, నాగలక్ష్మి, ఈఓఆర్డీ ఆనందయ్య, ఏపీఎం వెంకటనారాయణ, మహిళా కన్వీనర్‌ విజయలక్ష్మి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్‌ రామ్‌దేశాయ్‌, అగ్రీ అడ్వైజరీ బోర్డు చైర్మన్‌ కొండా మల్లికార్జున, వక్ఫ్‌బోర్డు సభ్యుడు తబ్రేజ్‌, శ్రీనివాసుల నాయుడు పాల్గొన్నారు.

6 వేల మంది మహిళలకు లబ్ధి

తాడిమర్రి: రాష్ట్రంలోని ఆడపడుచుల అభివృద్ధే ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి ధ్యేయమని డీసీఎంఎస్‌ చైర్మన్‌ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్‌ భువనేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. స్థానిక వైఎస్సార్‌ క్రాంతి పథకం కార్యాలయంలో ఏపీఓ సాంబశివుడు అధ్యక్షతన బుధవారం వైఎస్సార్‌ ఆసరా చెక్కు అందజేశారు. కార్యక్రమంలో సర్పంచు బాలమ్మ, వైస్‌ ఎంపీపీ బీసాని లింగమ్మ, కో–ఆప్షన్‌ సభ్యుడు బాబాఫక్రుద్దీన్‌, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఈఓఆర్డీ కామాక్షి, ఏపీఓ సంజీవరెడ్డి, సీసీలు నారాయణమూర్తి, మస్తాన్‌, గంగాధర్‌, ఉప సర్పంచు రమణారెడ్డి, సచివాలయ మండల కన్వీనర్‌ సాయినాథరెడ్డి, శివారెడ్డి పాల్గొన్నారు.

ముదిగుబ్బ: మండల పరిధిలోని సంకేపల్లి సచివాలయంలో బుధవారం వైఎస్సార్‌ ఆసరా మూడో విడత సంబరాలు నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌ చిత్రపటానికి మహిళలు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ ప్రసన్న వేణుగోపాల్‌, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

పథకాల అమలులో మహిళలకు ప్రాధాన్యం

పుట్టపర్తి టౌన్‌: సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మహిళలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని మున్సిపల్‌ చైర్మన్‌ తుంగ ఓబుళపతి పేర్కొన్నారు. వైఎస్సార్‌ ఆసరా వారోత్సవాల్లో భాగంగా బుధవారం పట్టణంలో 3వ సచివాలయం పరిధిలో 3, 6 వార్డులు చిత్రావతి బ్రిడ్జి ఏరియా, సమాధి రోడ్డు కాలనీలోని డ్వాక్రా మహిలకు చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు సీఎం జగన్‌మోహన్‌ రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. జై జగన్‌, థ్యాంక్యూ సీఎం సర్‌ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మున్సిపల్‌ చైర్మన్‌ మాట్లాడుతూ.. మహిళలను లక్షాధికారులను చేసేలా ముఖ్యమంత్రి జగన్‌ మోహన్‌రెడ్డి రాష్ట్రంలో పాలన సాగిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మెప్మా సీఎంఎం రమాదేవి, పుడా చైర్‌పర్సన్‌ లక్ష్మీనరసమ్మ, జిల్లా మెప్మా అధ్యక్షురాలు సాయిలీల, నెడ్‌ క్యాప్‌ డెరెక్టర్‌ మాధవరెడ్డి, వైస్‌ చైర్మన్‌ తిప్పన్న, పట్టణ కన్వీనర్‌ రంగారెడ్డి, కౌన్సిలర్‌ చెరువుభాస్కర్‌రెడ్డి, లక్ష్మీదేవి, సాయిలీల, మాజీ కౌన్సిలర్‌ నారాయణరెడ్డి, నాయకులు రమేష్‌, కడప రాజ, శ్రీనివాసులు పాల్గొన్నారు.



తనకల్లు: ఆసరా సంబరాలకు హాజరైన డ్వాక్రా మహిళలు

సజావుగా వారపు సంతల వేలం

పుట్టపర్తి అర్బన్‌: మండల పరిధిలోని పెడపల్లి, నిడిమామిడి వారపు సంతలకు బుధవారం ఆయా గ్రామ సచివాలయాల్లో వేలం పాట నిర్వహించారు. పెడపల్లి వారపు సంతను రూ.1.07 లక్షలకు వలీసాబ్‌, నిడిమామిడి వారపు సంతను గ్రామానికి చెందిన తులసమ్మ రూ.44,700లకు దక్కించుకున్నారు. వేలం పాట దక్కించుకున్న వారు ఏడాది పాటు సుంకం వసూలు చేసుకోవచ్చన్నారు. కార్యక్రమంలో సర్పంచులు మంగ్లీబాయి, లత, ఎంపీడీఓ అశోక్‌కుమార్‌రెడ్డి సెక్రెటరీలు తేజశ్రీ, ప్రభాకర్‌ తదితరులు పాల్గొన్నారు.

పెరిగిన పంచాయతీ ఆదాయం

కొత్తచెరువు: కొత్తచెరువు మేజర్‌ పంచాయతీలో బుధవారం సర్పంచ్‌ రాధ అధ్యక్షతన నిర్వహించిన వారపుసంత, దినసంత, బస్టాండ్‌, సులభ్‌ కాంప్లెక్స్‌ నిర్వహణకు వేలం పాటలు నిర్వహించారు. వారపుసంతను రూ.14,35,000 లకు వడ్డెనారాయణ కైవసం చేసుకోగా.. దినసరి సంతను వంశీకృష్ణ రూ.4,75,000లకు, బస్టాండ్‌ను బళ్లారి బాబు రూ.6,71,000లకు, సులభ్‌ కాంప్లెక్స్‌ను విజయకుమారి రూ.60,300లకు వేలం పాటలో దక్కించుకున్నారు. ఈ ఏడాది పంచాయతీకి రూ.8 లక్షల ఆదాయం పెరిగినట్లు ఈఓ గోపాల్‌ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సిద్దారెడ్డి, ఉప సర్పంచ్‌ యుగంధర్‌, కార్యదర్శులు గోపాల్‌, నరేష్‌ పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత గుర్తింపునకు సర్వే

కదిరి అర్బన్‌: స్థానిక ఎస్టీఎస్‌ఎన్‌ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గురువారం జాతీయ సేవాపథకం (ఎన్‌ఎస్‌ఎస్‌) ఆధ్వర్యంలో స్పెషల్‌ క్యాంప్‌ నిర్వహించారు. ఎర్రగుంటపల్లిలో 15 నుంచి 29 సంవత్సరాల వయస్సు ఉన్న ఉపాధి లేని యువతను గుర్తించేందుకు సర్వే చేపట్టారు. ఉపాధి లేని యువతను గుర్తించి మినిస్ట్రీ ఆఫ్‌ యూత్‌ అఫైర్స్‌ గవర్నమెంట్‌ ఆఫ్‌ ఇండియాకు పంపిస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌ డా.స్మిత, ఎన్‌ఎస్‌ఎస్‌ పోగ్రాం ఆఫీసర్‌ రాజ్‌మహ్మద్‌ పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

ముదిగుబ్బ: అర్హత వున్న ప్రతి ఒక్కరికి ముఖ్యమంత్రి వైఎస్‌ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలను అందిస్తున్నారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని 10, 14 వార్డుల్లో స్థానిక నాయకులతో కలిసి గుడ్‌మార్నింగ్‌ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అదే విధంగా మూడున్నర సంవత్సరాల్లో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరిస్తూ బ్రోచర్లను అందజేశారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్‌ ఇందుకూరి నారాయణరెడ్డి, నాయకులు చంద్రాయుడు, భాస్కర్‌, లోకేశ్వర్‌రెడ్డి, కిరణ్‌మోహన్‌ రెడ్డి, కుళ్లాయప్ప, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



పథకాల లబ్ధిపై ఆరా తీస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

ఆర్థికసాయం అందజేత



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న దృశ్యం

తాడిమర్రి: అనారోగ్యంతో మృతి చెందిన అగ్రహారం క్షేత్రసహాయకుడు సద్దల ఆదినారాయణ కుటుంబానికి ప్రభుత్వ అధికారులు, ప్రజా ప్రతినిధులు బుధవారం ఆర్థిక సాయం అందించారు. క్షేత్రసహాయకుడు ఆదినారాయణ అనారోగ్యంతో బాధపడుతూ ఈనెల 9న మృతి చెందాడు. దీంతో ఉపాధి సిబ్బంది, ఎంపీడీఓ కార్యాలయ సిబ్బంది, క్షేత్రసహాయకులు రూ.50 వేలు సేకరించారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం మృతుడి భార్య రాధికకు డీసీఎంఎస్‌ చైర్మన్‌ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్‌ భువనేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా నగదు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ విజయలక్ష్మి, ఈఓఆర్డీ కామాక్షి, ఏపీఓ సంజీవరెడ్డి, ఈసీ అశోక్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

నీటి ఎద్దడి తలెత్తనీయొద్దు

బత్తలపల్లి: వేసవిలో నీటి ఎద్దడి తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామ కార్యదర్శులు, సర్పంచులకు ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి, జెడ్పీటీసీ సభ్యురాలు కోటి సుధ సూచించారు. బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ.. సర్పంచ్‌, కార్యదర్శులు గ్రామాల్లోని చేతిపంపులు, పంచాయతీ బోర్లు పని చేసేలా చూసుకోవాలన్నారు. ఇందుకు ఆర్‌డబ్ల్యూఎస్‌ ఏఈ వరలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో సత్యసాయి నీరు నెలలో 10 రోజుల పాటు రావడం లేదన్నారు. సర్పంచులు, కార్యదర్శులు చర్యలకు ఉపక్రమించాలన్నారు. చేతి పంపులు రిపేరీలో ఉన్నట్లు తెలియజేసిన వెంటనే మరమ్మతులు చేసేందుకు మెకానిక్‌ను సిద్ధంగా ఉంచామన్నారు. కొన్ని పంచాయతీ బోర్లకు ఉన్న స్టాటర్‌ పెట్టెలు, కేబుల్‌ వైర్లు దొంగలు తెంపుకుపోయారని ఆయా పంచాయతీల సర్పంచులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ విషయాన్ని పోలీసుల దృష్టికి తీసుకెళ్దామని ఎంపీడీఓ అన్నారు. మండలంలోని అన్ని పాఠశాలలకు చెందిన విద్యార్థులు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలన్నారు. ఎంఈఓ చాముండేశ్వరి మాట్లాడుతూ.. పరీక్షల నిర్వహణ పకడ్బందీగానే జరుపుతామని, మాల్‌ప్రాక్టీస్‌ జరగకుండా అధికారులు సిబ్బందిని నియమించాలన్నారు. మండలంలో ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాల్లో ఇప్పటికీ నిర్మాణాలు మొదలు పెట్టని వారికి నోటీసులు ఇచ్చి, వారి పేర్లు తొలగించాలన్నారు. ఇళ్లులేని నిరుపేదలకు ఇంటి పట్టాలు ఇవ్వవచ్చునని డిప్యూటి తహసీల్దార్‌ హరి ప్రసాద్‌కు సూచించారు. కార్యక్రమంలో వైస్‌ ఎంపీపీ సాకే పార్వతి, వైఎస్సార్‌సీపీ జిల్లా అధికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, పశువైద్యాధికారి గుర్నాథరెడ్డి, మండల ఇంజినీర్‌ రమణయ్య, ఏపీఓ ఆదెప్ప, ఏపీఎం సుదర్శన్‌రాజు, ఏఓ ఓబిరెడ్డి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎంపీపీ గజ్జెల వెంగళరెడ్డి

అక్రమ లేఅవుట్ల తొలగింపునకు చర్యలు

కదిరి: పట్టణంలో వీధి కుక్కల స్వైర విహారంపై బుధవారం మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పరికి నజీమున్నీసా అధ్యక్షతన జరిగిన కౌన్సిల్‌ సమావేశంలో చర్చ జరిగింది. కుక్కల బీభత్సంపై మంగళవారం 'భౌ బాబోయ్‌' శీర్షికన 'సాక్షి'లో ప్రచురించిన కథనాన్ని కౌన్సిలర్‌ ఎంఎస్‌ ఫయాజ్‌ కౌన్సిల్‌ దృష్టికి తెచ్చారు. నిబంధనలను పక్కన బెట్టి చిన్నారులను తీవ్రంగా గాయపరుస్తున్న కుక్కలను ఊరి నుంచి తరలించాలని డిమాండ్‌ చేశారు. ఇందుకు కౌన్సిల్‌ మొత్తం మూకుమ్మడిగా ఆమోదం తెలిపింది. తప్పకుండా దీనిపై ప్రత్యేక దృష్టి సారిస్తామని కమిషనర్‌ శ్రీహరిబాబు హామీ ఇచ్చారు. మున్సిపల్‌ పరిధిలో పలుచోట్ల వెలసిన అక్రమ లే అవుట్‌లను తొలగించాలని కౌన్సిలర్‌ కిన్నెర కళ్యాణ్‌ డిమాండ్‌ చేశారు. రంజాన్‌ మాసంలో పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కౌన్సిలర్‌ షబ్బీర్‌ కోరారు. కౌన్సిల్‌ హాల్‌లో పాత ఫర్నిచర్‌ స్థానంలో కొత్తవి ఏర్పాటు చేయాలని మున్సిపల్‌ వైస్‌ చైర్మన్‌ రాజశేఖర్‌రెడ్డి కోరారు. ఖాద్రీశుడి బ్రహ్మోత్సవాల సందర్భంగా 55 మందిని పారిశుధ్య విభాగంలో తాత్కాలికంగా తీసుకుంటే వారిలో 40 మందికి మాత్రమే ఆమోద ముద్ర వేయడం కరెక్ట్‌ కాదని వైస్‌ చైర్‌పర్సన్‌ కొమ్ము గంగాదేవి తెలిపారు. మున్సిపాలిటీలో పొదుపు సంఘాల విభాగంలో పనిచేసే అధికారులు శ్రీనివాసరెడ్డితో పాటు మరో అధికారి గిరి ప్రవర్తనపై ఫిర్యాదులున్నాయని, వారిపై చర్యలు తీసుకోవాలని కౌన్సిలర్‌ మహమ్మద్‌ కౌన్సిల్‌ దృష్టికి తెచ్చారు.



మాట్లాడుతున్న చైర్‌పర్సన్‌ నజీమున్నీసా

కొన్నింటికే ఆమోదం..

అజెండాలోని కొన్నింటికి మాత్రమే కౌన్సిల్‌ ఆమోదం తెలిపింది. పట్టణ మాస్టర్‌ ప్లాన్‌లో కూడా పలు అంశాలను కౌన్సిల్‌ సభ్యులు తిరస్కరించారు. అవుట్‌ సోర్సింగ్‌ విభాగంగా చాలామంది తమ విధులను సక్రమంగా నిర్వర్తించడం లేదన్నారు. పని చేసే వారికే వేతనాలు ఇచ్చే విధంగా కౌన్సిల్‌ తీర్మానించింది. కూరగాయల మార్కెట్‌లో గుత్తలు వసూలు చేసుకునేందుకు నిర్వహించిన వేలం పాటలో విజయ్‌ అనే వ్యక్తికి అవకాశం కల్పించక పోవడంపై కౌన్సిలర్‌ అల్తా ముస్తఫా కమిషనర్‌పై మండిపడ్డారు. సకాలంలో తగిన పత్రాలతో హాజరు కానందునే అతనికి అవకాశం ఇవ్వలేదని కమిషనర్‌ సమాధానమిచ్చారు.

సమస్యల పరిష్కారానికి కృషి

ధర్మవరం: మున్సిపల్‌ కార్యాలయంలోని సమావేశ భవనంలో చైర్‌పర్సన్‌ లింగం నిర్మల అధ్యక్షతన బుధవారం కౌన్సిల్‌ సమావేశం వాడీవేడిగా జరిగింది. తొలుత అజెండాలోని అంశాలను మున్సిపల్‌ సిబ్బంది చదివి వినిపించగా సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు అనంతరం వాటిని కౌన్సిల్‌ ఆమోదించింది. అనంతరం వార్డు కౌన్సిలర్‌ కేతా లోకేష్‌, బ్రహ్మయ్యాచారి, కో–ఆప్షన్‌ సభ్యుడు బూశెట్టి రామకృష్ణ మాట్లాడుతూ.. పట్టణంలో ఉన్న హిందూ శ్మశాన వాటికలో స్థలం కొరత కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేకాక శ్మశాన వాటికలో మురుగునీరు చేరుతోందన్నారు. అలానే గీతానగర్‌, 8వ వార్డుల్లో తాగునీరు సరఫరా సక్రమంగా జరగడం లేదని తెలిపారు. ఇందుకు చైర్‌పర్సన్‌ స్పందిస్తూ హిందూ శ్మశాన వాటికకు పట్టణానికి చేరువలో స్థలం పరిశీలించామన్నారు. త్వరలోనే నిర్మాణం ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. వార్డుల్లో తాగునీటి సరఫరా సక్రమంగా జరిగేలా చర్యలు చేపట్టాలని కమిషనర్‌ మల్లికార్జునను ఆదేశించారు. కౌన్సిలర్‌ చందమూరి నారాయణరెడ్డి, గోరకాటి పురుషోత్తంరెడ్డి మాట్లాడుతూ.. పట్టణంలో దోమల వ్యాప్తి అధికంగా ఉందని ఫాగింగ్‌ చర్యలు వేగవంతం చేయాలన్నారు. అలానే పట్టణంలో ఉన్న శుద్ధజల వాటర్‌ప్లాంట్‌లలో నీటి నాణ్యతను పరిశీలించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలన్నారు. ఇందుకు కమిషనర్‌ మల్లికార్జున స్పందిస్తూ.. ప్రతి వార్డులోనూ ఫాగింగ్‌ జరిగేలా చూస్తామన్నారు. శుద్ధజల ప్లాంట్‌లను పరిశీలించాలని శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తామన్నారు. అనంతరం చైర్‌పర్సన్‌ లింగం నిర్మల మాట్లాడుతూ.. మున్సిపాలిటీలో సమస్యల సత్వరం పరిష్కారానికి కృషి చేస్తున్నామన్నారు. సభ్యులందరి సలహాలతో ప్రజలకు మరింత సేవలందించేందుకు చర్యలు చేపడతామన్నారు. అనంతరం 2వ వార్డులో ప్రజల సౌకర్యార్థం స్వంత ఖర్చులతో రూ.12 లక్షలు వెచ్చించి స్థలం కొనుగోలు చేసి రహదారి నిర్మించిన కౌన్సిలర్‌ వేముల జయరామిరెడ్డిని సన్మానించారు.



మాట్లాడుతున్న మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ లింగం నిర్మల

వడ్డీ రాయితీ సద్వినియోగం చేసుకోండి

పుట్టపర్తి టౌన్‌: మున్సిపాలిటీలో పరిధిలో ఇంటి, నీటి పన్నులపై ఈనెల 31వ తేదీ వరకూ ప్రభుత్వం అమలు చేస్తున్న వడ్డీ రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్‌ వెంకటరామిరెడ్డి పేర్కొన్నారు. పట్టణంలో ఇంటి నీటి పన్నులు వసూలు చేసేందుకు స్వయంగా కమిషనర్‌ సిబ్బంది, నాయకులతో కలసి పలు వార్డుల్లో స్పెషల్‌ డ్రైవ్‌ చేపట్టారు. ఏప్రిల్‌ 1 నుంచి వడ్డీ రాయితీ వర్తించదన్నారు. పన్నులు వసూలు చేయడమే లక్ష్యంగా 9 స్పెషల్‌ టీములు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌ఐ పార్వతమ్మ, సెక్రటరీ సాయి మోహన్‌ ,కౌన్సిలర్‌ చెరువుభాస్కర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్‌ నారాయణరెడ్డి పాల్గొన్నారు.

నేటి నుంచి లక్ష్మీ తారామ చెన్నకేశవస్వామి ఉత్సవాలు

తాడిమర్రి: స్థానిక లక్ష్మీ తారమ చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలను డీసీఎంఎస్‌ చైర్మన్‌ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్‌ సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం నుంచి నిర్వహించనున్నారు. ఏప్రిల్‌ 6న రథోత్సవం, 9న పవళింపు కార్యక్రమంతో ఉత్సవాలు ముగియనున్నాయి.

సంక్షిప్త సమాచారం

నియామక పత్రాల అందజేత

కదిరి టౌన్‌: 2021 సంవత్సరంలో పట్టణంలోని చైర్మన్‌ స్ట్రీట్‌లో భవనం కూలిన ఘటనలో మృతి చెందిన కుటుంబంలో ఒకరికి, అలాగే విధుల్లో ఉంటూ మృతి చెందిన ఉద్యోగుల కుటుంబాల్లో నలుగురికి బుధవారం కారుణ్య నియామకాల కింద ఉద్యోగాలు ఇచ్చారు. మున్సిపల్‌ చైర్‌పర్సన్‌ పరికి నజీమున్నీషా, కమిషనర్‌ శ్రీహరిబాబు వారికి నియామక పత్రాలు అందజేశారు. గతంలో ఎమ్మెల్యే సిద్దారెడ్డి ఇచ్చిన హామీ మేరకు వారికి ఉద్యోగాలు ఇవ్వడం జరిగిందని అధికారులు తెలిపారు. అలాగే రెండు ఫాగింగ్‌ మెషిన్లను కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ప్రారంభించారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకుడు పరికి సాధిక్‌ తదితరులు పాల్గొన్నారు.

పంటల బీమాపై తనిఖీలు

కనగానపల్లి: ఖరీఫ్‌–2021లో పంటల బీమా మంజూరైన రైతుల వివరాలు, భూ విస్తీర్ణాన్ని వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. 2021 ఖరీఫ్‌ బీమా మంజూరులో జరిగిన లోపుపాట్లపై పలువురు రైతులు ఫిర్యాదులు చేసిన నేపథ్యంలో మడకశిర ఏడీఏ కృష్ణా మీనన్‌ ఆధ్వర్యంలో వ్యవసాయ అధికారులు బుధవారం కనగానపల్లి మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా రైతుల పొలాల్లోకి వెళ్లి భూ విస్తీర్ణం, పంటల సాగు వివరాలు సేకరించారు. పంటసాగు చేసిన నష్టపోయిన రైతులకు అన్యాయం జరగకూడదన్న ఉద్దేశంతోనే ప్రభుత్వం తనిఖీలు చేయిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో ఏఓ కృష్ణకుమారి, ఏఈఓ ఆదినారాయణ, వీఎస్‌ఏ నాగేంద్ర పాల్గొన్నారు.

8 క్వింటాళ్ల రేషన్‌ బియ్యం పట్టివేత

కనగానపల్లి: మండల పరిధిలోని గుదివాండ్లపల్లి గ్రామ సమీపంలో అక్రమంగా తరలిస్తున్న 8 క్వింటాళ్ల రేషన్‌ బియాన్ని కనగానపల్లి పోలీసులు పట్టుకున్నారు. ఎస్‌ఐ హనుమంతరెడ్డి తెలిపిన వివరాల మేరకు.. బుధవారం తగరకుంట– ఎగువపల్లి రహదారిలో పోలీసులు తనిఖీలు చేస్తుండగా, ఓ ఆటోలో 20 ప్యాకెట్లు రేషన్‌ బియ్యాన్ని గుర్తించి సీజ్‌ చేశారు. బియ్యాన్ని తరలిస్తున్న గంగమ్మ, షేక్‌ ఫక్రుద్దీన్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. అనంతరం పౌరసరఫరాల శాఖ అధికారులకు సమాచారం అందించారు. అలాగే తరగకుంట సమీపంలో ఇసుక అక్రమంగా తరలిస్తున్న ట్రాక్టర్‌ను సీజ్‌ చేసి, వాహనదారుడు పేరూరు బ్రహ్మయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.


పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

ఎన్పీకుంట: పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్‌ ఇన్‌చార్జ్‌ సూపర్‌వైజర్‌ నరసమ్మ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని రెడ్డివారిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పోషకాహార వినియోగం, చిరుధాన్యాల వలన కలిగే లాభాలపై వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు శోభా, రజియా, అరుణ, అంజినమ్మ, భారతి తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: మండల పరిధిలోని రెక్కమాను గ్రామంలో బుధవారం 'పోషణ పక్వాడా' కార్యక్రమాన్ని నిర్వహించారు. సూపర్‌వైజర్‌ ప్రభావతి మాట్లాడుతూ.. గర్భిణులు పౌష్టికాహారం తీసుకోవాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సత్యవతి, సరస్వతి, మస్మా, రాణి పాల్గొన్నారు.

అలరించిన వాయిద్య కచేరి

ప్రశాంతి నిలయం: శ్రీరామ నవమి వేడుకల్లో భాగంగా బుధవారం సాయంత్రం సాయికుల్వంత్‌ సభా మందిరంలో సత్యసాయి మహాసమాధి వద్ద తబలా వాయిద్య కారుడు ముత్తు కుమార్‌, వయోలిన్‌ వాయిద్య కారుడు రంజిత్‌, ఫ్లూట్‌ వాయిద్యకారుడు అమిత్‌, కీబోర్డు వాయిద్య కారుడు సోలోమన్‌ తదితరులు సంయుక్తంగా వాయిద్య కచేరి నిర్వహించారు. గంట పాటు పరవశింపజేసే చక్కటి వాయిద్యంతో భక్తులను మైమరపించారు. అనంతరం సత్యసాయి విద్యార్థులు సంగీత కచేరి నిర్వహించారు.



వయోలిన్‌, ఫ్లూట్‌ వాయిస్తున్న కళాకారులు

పీజీలో కదిరి విద్యార్థిని ప్రతిభ

కదిరి అర్బన్‌: అనంతపురంలోని జేఎన్‌టీయూ పీజీ కళాశాలలో 2019–20 బ్యాచ్‌ పీజీ మెకానికల్‌ ఇంజినీరింగ్‌లో టాపర్‌గా నిలిచిన కదిరి పట్టణానికి చెందిన హరిచరణి బుధవారం కళాశాల వార్షికోత్సవంలో వైస్‌ చాన్సలర్‌ జింకా జనార్దన్‌ చేతుల మీదుగా అవార్డు అందుకుంది.